Regd. No. H 18

విడిప్రతి 0-30 పై.

15-8-69 శుక్రవారం

మార్చబడినది:-

షా ఫీ స్టోర్సు

ఫోను : 746

నెం 6. వెంకురామానాయుడు బిల్డింగ్సు సుబేదారుపేట — నెల్లూరుకు మార్చబడినది. మా ఖాతాదారులు గమనించి మాకు తగు ప్రోత్సాహము నిస్తారని కోరుతున్నాము.

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 33

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

16-8-69 శనివారంనుండి

"P. J." Colour

"గజాపాట్ యోధుడు"

గూఢచారి గొప్ప సస్పెన్స్ చిత్రం.

18-8-69 నుండి

Laurel and Hardy

Laughing 20s

# సహకార రంగంనుండి సోషలిజం!

## సంజీవరెడ్డిగారి ఎన్నికవరకు సిండికేట్‌తో సంపర్కమట-

## సోషలిజానికి మాత్రం ఇందిరాగాంధీతో సహకారమట!

## ముఖ్యమంత్రిగారు సామ్యవాదం జండా పట్టారు!



ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సామ్యవాద కెరటాలు లేస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ దుమారమే ఇందుకు నాందీప్రస్తావన చేసింది. తరువాత ఢిల్లీ ప్రభావం కూడా లేకపోలేదు. సంజీవరెడ్డిగారి ఎన్నిక వరకే సిండికేట్‌తో సంపర్కం అని, బ్యాంకుల జాతీయం మొదలైన సోషలిస్టు కార్యక్రమం విషయంలో మీతోనేనని బ్రహ్మానంద రెడ్డిగారు ఇందిరాగాంధీకి తెలుగు కూడలినే చెప్పేశారట.

ఆదివారంనాటి రాత్రి [illegible] క్లబ్‌లో రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల వార్షిక సభకు ప్రారంభోత్సవం చేస్తూ బ్రహ్మానంద రెడ్డిగారు సామ్యవాద ధ్వజాన్ని ఎత్తారు. సోషలిజంలేని ప్రజాస్వామ్యం నిరర్థకమన్నారు. సామాన్య ప్రజల అవసరాలను తీర్చలేకపోయినట్లయితే ప్రజాస్వామిక వ్యవస్థ మనుగడకే ప్రమాదం తప్పదన్నారు.

సోమవారంనాడు పత్రికా విలేఖరులను పిలిచి రాష్ట్రంలో సోషలిజం సంస్థాపన కార్యక్రమానికి ప్రారంభోత్సవం, సహకార సంఘాల చట్టం సవరించుద్వారా జరుగుతుందని వెల్లడించారు. సహకార సంఘాల్లో దురాచారాలు పెరిగిపోయాయి.

**మా హైదరాబాదు విలేఖరి**

వాటిపై కొందరు పెత్తందార్ల అధికారం పెచ్చుపెరిగిపోయింది; వీటిని తొలగించదలచాము, ఎవరూ, రెండుసార్లకంటే మించి ఏ పదవికీ ఎన్నిక కాకుండా నిషేధం పెడతాం, సహకార పరపతి ఇకముందు ఐదెకరాలకంటే మించి కమతాలు లేని సన్నకారు రైతాంగానికే 90 శాతం చెందేటట్లుకూడా చట్టంలో మార్పులుచేస్తాం అని ప్రకటించారు.

ఇంతవరకు బాగానేవుంది. మాటలు చెప్పడం సులభం. చేసిచూపడం కష్టం. రెండుమూడు సంవత్సరాల కిందం రాష్ట్ర సహకారసంఘాల చట్టాన్ని కూలంకషంగా సవరిస్తూ రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును ఆమోదించింది. దీని ద్వారా జరిగిన మౌలికమైన మార్పు ఏమిటంటే, ఏ సహకార సంఘంలోకూడా అర్హతవున్న ఏ పౌరుడికి సభ్యత్వం నిరాకరించడానికి వీల్లేదు. ఇలాంటివే మరికొన్ని మార్పులుకూడా ప్రధానమైనటువంటివి, ఇంకా ప్రవేశపెట్టవచ్చును. కాని చట్టాన్ని అమలుచేసే వారిలో చిత్తశుద్ధి, చట్టం నియమమంటే గౌరవం లేకపోతే, చట్టాలెంత ఘనమైనవైతే మాత్రమేం? కొత్తచట్టమచ్చాక వచ్చినతరువాతకూడా పూర్వంలాగే సహకారసంఘాలు కొందరు పెత్తందార్ల స్వాధీనమై, వారి చెప్పుచేతల్లోవున్నవారికే ప్రయోజనకారిగా వుండిపోయాయి. ఇప్పటికీకూడా పెక్కుసంఘాల్లో ఏపదవికైనా ఒకే వ్యక్తి రెండుసార్లు మూడుసార్లకంటే ఎన్నిక అవడానికి వీల్లేదు. ఎన్నికలు రిజిస్ట్రారు ప్రతినిధి సమక్షంలో అతని ఆధ్వర్యాన జరగాలి. ఇంతకంటే ఎన్నికల్లోని అక్రమాలను నిరోధించడానికి మంచిమార్గముంటదా. కాని ఎన్ని సంఘాల్లో చట్టప్రకారం ఎన్నికలు కాకుండా మంత్రులు, వారి వంతుదార్లు నిరోధించడంలేదు? తమకిష్టమైనవారు ఎన్నికయే పరిస్థితిలేకపోతే, పైనుంచి స్టేలు తెచ్చుకోవడంలేదు? నిర్వాహకవర్గాలను రద్దుచేసి, స్పెషల్ ఆఫీసరుని వేయడమో, లేక తమకు కావలసిన వారితో కూడిన నిర్వాహకవర్గాన్ని నామినేట్ చేయడమో జరగడంలేదు?

ఇటీవల రిజర్వుబ్యాంకువారు గ్రామీణ పరపతి సౌకర్యాల పరిశీలన చేసేటందుకు బర్రా వెంకటప్పయ్య అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించారు. ఈ సంఘం నివేదిక సమగ్రమైనదేకాక మహత్తరమైనది. వచ్చే పదిసంవత్సరాల్లో రైతాంగానికి పరపతి సౌకర్యాన్ని విస్తృతీకరించడంలో ఈసంఘం సిఫార్సులు ప్రధానమైన పాత్రను వహించబోతున్నాయి. ఈ నివేదికలో సహకార సంఘాలగూర్చి ఈ విధంగా పేర్కొన్నారు: "ఈ సంఘాల్లో సభ్యత్వం అందరికీ వుండాలని వున్నప్పటికీ, ఆచరణలో సాధారణంగా ఏ ఒక్క రాజకీయ పార్టీకో చెందినవారి స్వాధీనంలో వుంటున్నాయి. ఆ పార్టీకి చెందనివారికి ఈసంఘాల ప్రయోజనం శూన్యం. ఒక్కొక్కప్పుడు ఆ పార్టీలోనే ఎదురు ముఠాకి చెందినవారికికూడా ప్రయోజనముండదు."

సహకార సంఘాల్లో దురాచారాల గూర్చి ఇంకా వివరాలు ఆ నివేదికలో వున్నాయి. ఈ దారుణస్థితికి ముఖ్యమైన మన రాజకీయ జీవనం, పరిపాలనా పద్ధతులే కారణమని వేరే చెప్పనక్కరలేదు.

సోషలిజమంటే ప్రజల్లో ఆసక్తి చాలా వుంది. కాని మేధావి వర్గాల్లో కాంగ్రెస్ వారి సోషలిజమంటే భయసందేహాలు చాలా వున్నాయి. ముఠాలు కక్షలకు లోబడి

—కొరవ 6 వ పేజీలో

నాణ్యతకు – మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరుపట్టణములో

*** ద్వారక ***

మిల్లువారలచే అనుమతి పొందిన

మఫత్‌లాల్ గ్రూపుమిల్సు

అథరైజ్డు టెక్స్‌టయిల్ షో రూమ్

ట్రంకురోడ్డు (చంద్రభవన్ ప్రక్కన) నెల్లూరు

దయచేయ ప్రార్థన

ఇది ఒక్కటిమాత్రమే మిల్లులచే అనుమతిపొందినషాపు

ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లువారు
నిర్ణయించిన ధరలకు లభించును.

☞ అన్యదా జరుగు ప్రకటనలు వ్యాపారమునకు మాత్రమే.

నెల్లూరు పట్టణములో "ద్వారక" ఒక్కటిమాత్రమే ప్రప్రథముగా
మిల్లులచే అనుమతి పొందినది.

స్థాపితం : 1968. Phone : PP 833.

వాసవి ఫైనాన్సు కార్పొరేషన్

REGD. No. 1800:
(5/494, శ్రీరంగరాజపురం.)

స్టోన్‌హవుస్‌పేట—నెల్లూరు-2.

నెల్లూరుజిల్లాలో ప్రప్రథమంగా తమ తమ ఆర్థికావసరములు తీర్చుకొనుటకు వాసవి ఫైనాన్సు కార్పొరేషన్ ప్రారంభించినామని తెలియచేయుటకు చాల సంతసించుచున్నాము. ఇందు యీ క్రింద తెలుపబడిన విధముగా చీట్లుకూడ నడుపబడుచున్నవి.

| చీటి విలువ | వాయిదా కాలం | మొత్తం వాయిదాలు | కంపెనీ కమీషన్ |
|---|---|---|---|
| రూ. 10 000/- లు | నెలకు | 20 | 2 % |
| రూ. 5000/- లు | ,, | 20 | 2½% |
| రూ. 2000/- లు | ,, | 20 | 3 % |
| రూ. 10,000/- లు | 15 రోజులు | 20 | 2 % |
| రూ. 9000/- లు | ,, | 30 | 2 % |
| రూ. 5000/- లు | ,, | 20 | 2½% |
| రూ. 2000/- లు | ,, | 20 | 3 % |

ఇతర వివరములకు ఆఫీసువద్ద సంప్రదించ కోరుచున్నాము. ఈఅవకాశమును అందరు వినియోగించుకొనగలరని ఆశించుచున్నాము.

—— ఇట్లు భాగస్తులు ——

బొమ్మిశెట్టి వీరభద్రయ్య.
హోల్‌సేల్ క్లాత్ మర్చంట్.

సుంకు సురేంద్రనారాయణ.
ల్యాండ్‌లార్డు.

బచ్చు వెంకటరమణయ్య.
ప్యాడీ అండ్ రైస్ మర్చంట్

చుండూరు వెంకటకృష్ణయ్య.
జనరల్ మర్చంట్.

రాతికింద అచ్చయ్య.
ఆటోమొబైల్స్ మర్చంట్.

నూనె సాయినాథ్, బి. ఏ.,
కంట్రాక్టర్-ప్యాడీ అండ్ రైస్ మర్చంట్.

శ్రీమతి దుగ్గిశెట్టి రమాసత్యనారాయణ.

